నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | సెప్టెంబర్ 21, 2023 | www.navatelangana.com

రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌తో జిల్లా అధికారుల భేటీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథితో నిజామాబాద్ జిల్లా ఉన్నతాధికారులు బుధవారం భేటీ అయ్యారు. పొరుగునే ఉన్న నిర్మల్ జిల్లా బాసరలో గల ట్రిపుల్ ఐ.టీలో ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రేరణ కల్పించే కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ బుధవారం బయలుదేరి వెళ్తూ, మార్గమధ్యంలో గల నిజామాబాద్ రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహంలో కొద్దిసేపు బస చేశారు. ఈ సందర్భంగా ఆయనకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, అదనపు డీసీపీ జయరాం, జెడ్పి సీఈఓ గోవింద్ తదితరులు స్వాగతం పలికి కమిషనర్ పార్థసారథితో భేటీ అయ్యారు. పలు అంశాలపై జిల్లా అధికారులతో చర్చించిన కమిషనర్, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గెస్ట్ హౌజ్ కు చేరుకున్న కమిషనర్ పార్థసారథి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం బాసర ట్రిపుల్ ఐ.టీ లో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

మధ్యాహ్నం నుంచి ఇంటికే

భోజనం లేక స్కూళ్ల నుంచి ఇండ్లకు వెళ్లిపోతున్న విద్యార్థులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడంతో వారు సమ్మె బాట పట్టిన విషయం విధితమే. అయితే స్కూళ్లల్లో మధ్యాహ్న భోజనం నిలిచిపోతున్నా.. ప్రభుత్వం మొండిపట్టు వీడటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూళ్లల్లో మధ్యాహ్న భోజనం నిలిచిపోవడంతో పలువురు పిల్లలను మధ్యాహ్నం నుంచి ఇండ్లకు బ్యాగులతో తిరిగి వెళ్లిపోతున్నారు. పెద్దకొడప్ గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఇండ్లకు వెళ్లేందుకు ఆటోల వద్ద పడిగాపులు కాచారు.

నిజామాబాద్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బైటాయించి నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు, నాయకులు



కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట పోలీస్ బారీ కేడ్‌లను తోస్తూ ముట్టడికి తరలుతున్న సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీలు



అంగన్‌వాడీల జంగ్

- సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం
- పెద్దఎత్తున తరలివచ్చిన అంగన్‌వాడీలు
- అంగన్‌వాడీలను, సీఐటీయూ నాయకులను ఈడ్చుకుంటూ వెళ్లిన పోలీసులు
- మహిళలున్న చోట మగ పోలీసుల జులూం
- తీవ్రంగా ప్రతిఘటించిన నాయకులు
- పలువురికి గాయాలు
- త్వరలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్/కామారెడ్డి(తాడ్వాయి)

అంగన్‌వాడీల ఆందోళనలతో ఇరు జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్‌లో దద్దరిల్లాయి. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, గ్రాడ్యూటీ చెల్లించాలని, రిటైర్‌మెంట్ తర్వాత వేతనంలో సగం పెన్షన్‌గా చెల్లించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 10వ రోజుకు చేరుకుంది. పది రోజులుగా సమ్మె చేపట్టినా పాలకులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం చలో కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. ఆయా జిల్లాల అంగన్‌వాడీ కార్యకర్తలు సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో నిజామాబాద్, కామారెడ్డి కలెక్టరేట్‌ల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అంగన్‌వాడీలను అడ్డుకొని ఈడ్చుకెళ్లడంతో నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ప్రతిఘటించారు. దీంతో పలువురికి గాయాలు అయ్యాయి. ప్రభుత్వ, పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



కామారెడ్డిలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న అంగన్‌వాడీలు



కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు గేట్ ఎక్కుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

సమస్యలు పరిష్కరించకుండా పోలీసులతో దాడులా.??

నిజామాబాద్‌రూరల్ : జిల్లాలోని వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు ఆయాలు మినీ వర్కర్లు పాల్గొని బైపాస్ రోడ్‌లోని పెట్రోల్ బంక్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్‌ను ముట్టడించారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ప్రాంగణాన్ని హెూరెత్తించారు. అనంతరం కలెక్టర్ బయటకు రాకపోవడంతో అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు నాయకులు గేట్లను కోయటం, గేట్లు ఎక్కటంతో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. పోలీసులు పెద్ద ఎత్తున మొహరించి అంగన్వాడీ కార్యకర్తలను లాగేయడం తో కోపద్రిక్తులైన అంగన్వాడీ కార్యకర్తలు పోలీసులతో వాగ్వా దానికి దిగారు. మహిళలున్న చోట మగ పోలీసులు ఎలా అడ్డుకుంటారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున గేట్లను ఎక్కి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. పోలీసులు ఎంత నిలువరించినా అంగన్వాడీ ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలతో ముందుకు కదలటంతో పోలీసుల దురుసుతనంతో సిఐటియు నాయకురాలు నూర్జహాన్, మరి కొంతమంది అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు స్వల్ప గాయాల య్యాయి, అనంతరం ఏసిపి జోక్యం చేసుకొని అంగన్వాడీ కార్యకర్తలను సిఐటియు నాయకులు ప్రతినిధి వర్గాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వద్దకు తీసుకు వెళ్ళటంతో గొడవ సద్దుమణిగింది. అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, అధ్యక్షులు శంకర్ గౌడ్ మాట్లాడారు.



నిజామాబాద్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్త నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

రాష్ట్ర ప్రభుత్వం మహిళల పట్ల చులకన భావంతో ఉండటం మూలంగా గత పది రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ సమస్యను పరిష్కరించే బదులు రెచ్చగొట్టే విధంగా అంగన్వాడి సెంటర్ తాళాలను పగలగొట్టడం పోటీ కార్మికులను పెట్టి సెంటర్ను నిర్వహించాలని ఒత్తిడి చేయడం సమ్మెలో ఉన్న కార్యకర్తలను బెదిరిస్తున్నారని అన్నారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని అంగన్వాడీ యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని దానికి జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు అవుతున్నా సమస్యలను పరిష్కరించకపోవడంతో సమ్మెలోకి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి సంఘీభావం ప్రకటించి అంగన్వాడి కార్యకర్తలతో మాట్లాడారు.

ఈ పోరాటంలో సిఐటియు నాయకులు మల్యాల గోవర్ధన్, గారంగుల కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వేషాల గంగాధర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవగంగు, స్వర్ణ, కోశాధికారి చంద్రకళ జిల్లా నాయకులు మంగాదేవి, శివరాజమ్మ, వివిధ మండలాల నాయకులు అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు శాంతియుతంగా కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు. కలెక్టర్ కార్యాలయం చేరుకోగానే ఒక్కసారిగా పోలీసులు ఓవర్ యాక్షన్ ప్రదర్శించి మహిళలు అని కూడా చూడకుండా అంగన్‌వాడీ ఉద్యోగులపై పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించారు. నాయకులను, అంగన్‌వాడీలను అడ్డుకునే క్రమంలో పలువురు గాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాల్ని ఆపాలని చూస్తే ఉద్యమం ఉధృతమే అవుతది తప్ప పోలీసులను అడ్డంపెట్టి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల గుణపాఠం చెప్తామని తెలంగాణ అంగన్‌వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు సురేష్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

సీఐటీయూ జిల్లా కన్వీనర్ కే. చంద్రశేఖర్ మాట్లా డుతూ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ మహిళలు కారా..? వీరు నడుపుతున్న అంగన్‌వాడీ సెంటర్లలో కనీస వసతులు కల్పించలేని దద్దమ్మ ప్రభుత్వం వీరి న్యాయమైన డిమాండ్ల కొరకు పోరాటం చేస్తే మహిళలని కూడా చూడకుండా పోలీసులు లాఠీలతో సరు కట్టెలతో, పిడి గుద్దులు గుద్దుతూ బూటు కాలుతో తొక్కుతూ చాలామంది అంగన్వాడి ఉద్యోగు లపై దురుసుగా ప్రవర్తించారని మండిపడ్డారు. అలా ప్రవర్తించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు, రాజనర్సింలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్, సిఐటియు నాయకులు ఖలీల్, శ్రీనివాస్, వీరయ్య, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు కల్పన, జిల్లా ప్రధాన కార్యదర్శి బాబాయ్, అనసూయ, దేవకర్ణ, రోజా, సవిత, లలిత, మంజుల, రాజేశ్వరి, ఉమా, రాధా, రాజశ్రీ వేయిమందికి పైగా అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మద్దతు

సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు కలెక్టరేట్ ముట్టడి చేపట్టగా.. కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. కలెక్టరేట్‌ను సందర్శించి అంగన్‌వాడీలతో, నాయకులతో మాట్లాడారు. నిజామాబాద్‌లో మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, కామారెడ్డి మాజీ మంత్రి షబ్బీర్‌అలీ మద్దతు పలికి మాట్లాడారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ హయాంలో అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేసి ఇతరాత్ర డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



నిజామాబాద్‌లో నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

మూగజీవాలకు అందని వైద్యం

- అందుబాటులో లేని పశు వైద్యులు



12 గంటల సమయంలో తాళం వేసి ఉన్న పశువైద్యశాల

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలో పశువైద్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. విధుల్లో ఎప్పుడు ఉంటారో.. ఎప్పుడు ఉండరో తెలియని దుస్థితి నెలకొంది. తాజాగా బుధవారం పశువైద్య శాల మూసివేసి ఉండటంతో పలువురు రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు సేవలు అందించాల్సిన సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో మండల కేంద్రంలో సేవలు నిలిచిపోయాయి. మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాలలో పశువులకు సేవలు అందించేందుకు పెద్ద కొడపగల్ మండల కేంద్రంలో ప్రభుత్వం పశువైద్యశాలను ఏర్పాటు చేసింది. ఈ పశువైద్యశాలలో ఒక డాక్టర్, ఒక జూనియర్ పాశువైద్యాధి, ఒక అటెండర్, పోస్టును కేటాయించారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రికి ఇంఛార్జి పశు వైద్యధికారి ఉండగా జూనియర్ వెటర్నరీ ఆఫీసర్‌తో పాటు అటెండర్ విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం ఇన్‌చార్జి పశువైద్యులు ఇతర చోట విధుల్లో ఉండగా మిగిలిన సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పశువైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక వ్యయ ప్రయాసాలకోర్చి పశువులను తీసుకొని వస్తే.. ఎవరూ అందుబాటులో లేరని అసహనం వ్యక్తం చేశారు.

ఎన్నికలను తలపిస్తున్న ప్రచారం

నవతెలంగాణ-సదాశివనగర్



మండలంలోని పద్మాజీవాడి చౌరస్తాలో బుధవారం ఎన్నికలను తలపించేలా ప్రచారం చేపడుతున్నారు. సంతను పురస్కరిం చుకొని మదన్‌మోహన్ వాహనాలకు ఎల్ఈడి స్క్రీన్ లు ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహించారు.

నిబ్బరంగా.. నిజాయితీగా చేస్తాం

- కాంగ్రెస్, బిజెపి ప్రజలను మభ్యపెట్టుతున్నాయి
- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-వర్ని(చందూర్)/నసురుల్లాబాద్

నియోజకవర్గంలో ప్రజలకు చెప్పింది, ప్రజలు అడిగింది ఇస్తున్నామని, రాష్ట్రంలో చెప్పింది నిజాయితీగా ఇస్తున్నామని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం చందూర్ మండలం ఘనపూర్ గ్రామంలో 2 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను పారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేశారు. ఎస్. సి కాలనీ చెందిన 45 కుటుంబాల వారు ఓటు వేసి గెలిపిస్తామని తీర్మానం ఇచ్చారు. ఈ సందర్భంగా సమావేశంలో అయన మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గం లో అసలైన పేదలకు డబుల్ బెడ్ ఇండ్లు 11వేల డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇచ్చినట్టు తెలిపారు. ఘనపూర్ గ్రామానికి 2 కోట్ల రూపాయలు నిధులతో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. అంగన్వాడీ సెంటర్, ఎస్ టి హల్, బోయి హల్, పంచాయతీ భవనం, మహిళా సంఘ భవనం, ప్రహరీల నిర్మాణం, సిసి రోడ్లు, డ్రై నేజీలు నిర్మాణం పూర్తి అయిందన్నారు. ఇంక గ్రామస్తులు అడిగి వాటిని తప్పకుండ ఇస్తానని హామీ ఇచ్చారు.



చందూర్‌లో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

కాంగ్రెస్, బిజెపి వారు గొప్పలు చెప్పుకుంటూ ప్రజల వద్దకు ఓట్ల కోసం వస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని అన్నారు. వారికి దమ్ముంటే పని చేసి చెప్పాలని, బీజేపీ, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని, ఇక్కడ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, ఏ ఎం సి చైర్మన్ మూడ్ కవిత, గ్రామ సర్పంచు దాసరి గంగారాం మండల అధ్యక్షులు అంబర్ సింగ్, సర్పంచ్ లు కర్లం సాయరెడ్డి, సత్యనారాయణ, దేవి సింగ్, మేడిపల్లి రవి, ఏ ఎం సి చైర్మన్ ప్యారం అశోక్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ మాధవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ గౌడ్ తదితరులు పల్గొన్నారు.

మత్స్యకారుల కోసం పలు పథకాలు

నసురుల్లాబాద్ : మత్స్యకారులు దళారులకు తక్కువ ధరకు చేపలు అమ్మి నష్టపోవద్దని, చెరువుల పై పూర్తి హక్కులు మత్స్యకారులకే ఉన్నాయని రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నసురుల్లా బాద్ మండలంలోని దుర్కి గ్రామంలో పీర్ల చెరువులో 90 వేల చేప పిల్లల పంపిణీ చేశారు. చెరువు కట్ట పైన ఉన్న సందర్శించి ప్రార్థనలు చేశారు. పీర్ల చెరువు కట్టపై ఏర్పాటు చేసిన బహిరంగ సభలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలో మొత్తం 69 చెరువులు ఉన్నాయని, ఈ సంవత్సరం 32 లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డిటి మల్లయ్య, జిల్లా అధ్యక్షుడు డి గంగాధర్, ఎంపిపి పాల్త్య విఠల్, పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, జిల్లా కో అప్షన్ మెంబర్ మజీద్, సర్పంచ్ శ్యామల శ్రీనివాస్, మండల కో అప్షన్ మెంబర్ ముస్తఫా ఉషేన్, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వరలక్ష్మి గ్రూపు అవకతవకలపై విచారణకు వినతి

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ వరలక్ష్మీ గ్రూప్ సభ్యుల రుణాల చెల్లింపులు క్రమం తప్పకుండా చెల్లించినప్పటికీ, వనిత వివో, సీఏ నవ్య కేవలం రెండు సంవత్సరాలలో సుమారు 7 లక్షల రూపాయల వరకు చెల్లించాలని రికార్డులలో చూపించడం ఎంతవరకు సమంజసమని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని ఐకెపి కార్యాలయంలో ఇన్చార్జి ఏపిఎం భాస్కర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మికి వినతిపత్రాలను అందజేశారు. వరలక్ష్మి గ్రూపుకు సంబంధించిన రికార్డులపై సమగ్ర విచారణ జరిపించి మహిళలకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు. ప్రతి నెల వడ్డీ వ్యాపారస్తుల వద్ద అప్పులు చేసి సక్రమంగా రుణాలను చెల్లిస్తున్న పెద్ద మొత్తంలో అవకతవకలు జరిగినట్లు వారు ఆరోపించారు. శ్రీనిధి రుణాలను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నప్పటికీ కేవలం రెండు సంవత్సరాలలో నాలుగు లక్షల రూపాయల తేడా కనిపిస్తుంది అన్నారు. డ్వాక్రా గ్రూపు మహిళలు క్రమం తప్పకుండా రుణాలను చెల్లిస్తున్నప్పటికీ రికార్డులలో మాత్రం తిరిగి చెల్లించాలని సీఏ చెప్పడం శోచనీయమన్నారు. సంబంధిత అధికారులు రికార్డ్ లపై సమగ్ర విచారణ జరిపించి మహిళలకు న్యాయం చేయాలని వారు కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో పుష్ప, పూజ, సులోచన, రూప, కమల, భూలక్ష్మి తదితరులు ఉన్నారు

విక్రయానికి పసికందు

- భగ్నం చేసిన పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్


మూడు నెలల పసికందును అమ్మడానికి చూసిన విషయం తెలుసుకున్న ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ విజయ్ బాబు అడ్డుకొని భగ్నం చేశారు. ఈ ఘటన మంగళవారం రాత్రి నిజామాబాద్ నగరంలో చోటుచేసుకుంది. నిజామాబాద్ ఒకటవ టౌన్ ఎస్ హెచ్ ఓ విజయబాబు కథనం ప్రకారం.. నవీపేట్ మండలం అభంగపట్నం గ్రామానికి చెందిన దర్శనం సంధ్య గంగాధర్ దంపతులు మూడు నెలల కుమారుడిని ఇతరులకు అమ్మేందుకు ప్రయత్నించారు. జగిత్యాల జిల్లా చర్ల పల్లి గ్రామానికి చెందిన చర్ల స్వప్న, గంగారం దంపతులు 45 వేలకు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేశారు. డిట్టి లక్ష్మణ్ అనే వ్యక్తి ద్వారా అక్రమంగా దత్తత పేరుతో విక్రయించేందుకు యత్నిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఆ ప్రయత్నాన్ని భగ్నం చేశారు. ఈమెరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి బాలుడిని శిశువిహార్‌కు తరలించినట్లు ఎస్ హెచ్ ఓ విజయ్ బాబు తెలిపారు.

అయితే ఈ మధ్యకాలంలో చిన్నారులు పుట్టగానే అమ్మడానికి కుటుంబ సభ్యులు భారమవుతుందని అమ్మడానికి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు వాటిపై కనిపెట్టారు అందులో ఈ నెలలో రెండు ఘటనలు జరిగాయి. చిన్నారులను అమ్ముకొని జల్సాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.

ప్రభుత్వానికి కనువిప్పు కలిగించు..

వినాయకుడిని వేడుకున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

నవతెలంగాణ-భిక్కనూర్



గణపతి విగ్రహానికి విన్నపం

వినాయక మా సేవలను గుర్తించాలని కోరుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు వినాయ కునికి విన్నవించారు. తెలంగాణ విశ్వవిద్యాలయం, దక్షిణ ప్రాంగణంలో యూనివర్సిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ 16వ రోజు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సునీత, నిరంజన్ శర్మ, రమాదేవి, వైశాలి, సరిత, శ్రీమాతా నరసయ్య, దిలీప్, కనకయ్య పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ సహకార పొదుపు సంఘాల సమావేశం



నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో బుధవారం మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2022- 2023 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఆర్థిక, సామాజిక కార్యక్రమాల గురించి చర్చించారు. ఆర్థిక లావాదేవీల పై ఆమోదాన్ని తెలిపారు. మార్పు చెందిన బైలా గురించి వివరించి ఆమోదించుకున్నారు. సమావేశంలో సమాఖ్య అధ్యక్షురాలు సంగీత, పాలకవర్గం సభ్యులు,వివిధ బ్యాంకుల మేనేజర్లు,ఈసీ సభ్యులు, సీసీలు, సిబిఓ ,ఆడిటర్ ,ఏపిఎం తదితులున్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రభుత్వం గ్రామాలు, తండాలు అభివృద్ధి చేయడానికి కోట్ల రూపాయల మంజూరు చేస్తుందని, పనులు జరిగే చోటా నాణ్యత ప్రమాణాలలో ఏలాంటి రాజీ పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ అన్నారు. బుధవారం ఇందల్ వాయి మండలంలోని త్రియంబక్ పేట్‌లో ఎస్ డి ఎఫ్ నుండి 10లక్షల రూపాయలతో కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు అభివృద్ధి చేయడానికి రూరల్ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక కృషి చేస్తున్నారని, పనులు నాణ్యతతో చేయించే విధంగా చూడాలని సూచించారు. రాబోవు రోజుల్లో అయా గ్రామాలకు నిధులు మంజూరు కానున్నాయని, దానిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ హిర బాయి సీతారాం, కిషన్ నాయక్, సీనియర్ నాయకులు అరటి రఘు,శీను, సాయిలు, లక్ష్మయ్య, శేఖర్, గంగాధర్, సాయిలు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 50శాతం రిజర్వేషన్స్ కల్పించాలని ర్యాలీ



ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

భారతదేశంలోనే అత్యధికంగా ఉన్న బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీవీఎస్ విద్యార్థిసంఘం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవతే ప్రతాప్ తెలిపారు. బుధవారం నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్ ఆధ్వర్యంలో కేంద్రంలోని స్థానిక ఉమెన్స్ కాలేజ్ నుండి కంఠేశ్వర్ వరకు విద్యార్థులతోని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నవతె ప్రతాప్ మాట్లాడుతూ.. మహిళా బిల్లును మహిళా బిల్లు గానే చూడాలి లేదంటే కులాలవారీగా.. జనాభా ప్రకారం.. రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, ప్రతి ఒక్కరికి జనాభా ప్రకారం సమానంగా రిజర్వేషన్ కల్పిస్తూ భారత దేశంలోనే అత్యధికంగా ఉన్న బీసీలకు 50శాతం రిజర్వేషన్స్ కల్పించాలని కోరారు. లేదంటే పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి వైశాచి సంతోష్, నగర అధ్యక్షులు, కార్యదర్శి వెంకట్ యాదవ్, ప్రసాద్, జిల్లా నాయకులు పరమేష్ చిన్న సతీష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన యువకుడిపై చర్యలు తీసుకోవాలి

- వీడీసీ ఆధ్వర్యంలో రాస్తారోకో



జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న వీడీసీ సభ్యులు

నవతెలంగాణ-మోర్తాడ్

దాడికి పాల్పడిన యువకుడిపై చర్యలు తీసుకోవాలని వీడీసీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. వేల్పూర్ మండలం రామన్నపేటలో ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు గాయపడ్డారు. గాయపరిచిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని బాధితుడికి మద్దతుగా వీడిసి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కొన్ని రోజులుగా ముదిరాజ్ కులానికి , గ్రామస్తులకు ఘర్షణ జరుగుతున్న విషయంలో బుధవారం ఇద్దరూ ఘర్షణకు పాల్పడగా ఒకరికి గాయాలయ్యాయి. గాయాల పాలైన వ్యక్తి ఫోన్లో ఫిర్యాదు చేయగా, మరో వర్గానికి చెందిన వ్యక్తి నేరుగా ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కి వెళ్లాడు. ముందే ఫిర్యాదు వచ్చిందని విషయాన్ని పరిశీలించి కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. రాస్తారోకో వద్దకు పోలీసులు చేరుకుని చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

టోల్ ప్లాజా సిబ్బందికి

ఎలక్ట్రికల్ మాక్ డ్రిల్, సిపిఆర్, ప్రథమ చికిత్సలపై శిక్షణ




శిక్షణనిస్తున్న అధికారి

నవతెలంగాణ- డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండల కేంద్రంలోని అత్వాంగ్ టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ లో బుధవారం టోల్ ప్లాజా సిబ్బంది అందరికీ ఎలక్ట్రికల్ మాక్ డ్రిల్, సిపిఆర్‌పై ప్రథమ చికిత్స అందజేసే విధానంపై శిక్షణను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓఅండ్ఎం హెడ్ కులదీప్ సింగ్, ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్ సింగ్ పాల్గొని జాతీయ రహదారి44 పై ఎక్కడైనా ప్రమాదాలు చోటు చేసుకునే సమయంలో సిబ్బంది క్షతగాత్రులను తరలించే చికిత్సపై అవగాహన కల్పించారు. మెయింటెనెన్స్ మేనేజర్ గౌరీ నాయుడు, రూట్ ఆపరేషన్ మేనేజర్ నీరజ్ దేశ్ పాండే, సీఓఐసీ వీరబాబు, టోల్ ప్లాజా మేనేజర్ చలపతి రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేముల ప్రశాంత్ రెడ్డికే మద్దతు

క్రైస్తవుల ఏకగ్రీవ తీర్మానం



తీర్మానం కాపీ అందజేస్తున్న క్రైస్తవులు

నవతెలంగాణ-ఏర్గట్ల

రాబోయే ఎన్నికల్లో వేముల ప్రశాంత్ రెడ్డికి తమ మద్దతు అంటూ బట్టాపూర్ గ్రామానికి చెందిన క్రైస్తవులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పత్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్కం పద్మాసాగర్, ఉపసర్పంచ్ చిల్క భగీరథ కిషన్, నాయకులు ఇమామ్, భీమ గంగాధర్, భూషనవేణి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన, చిత్రలేఖన, ఉపన్యాస పోటీలు

- స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల సందర్భంగా..

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ఆర్మూర్/మాక్లూర్

మండలంలోని హాస కొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వచ్ఛతాహీ సేవ పక్షోత్సవాలలో భాగంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఆరు బయట మలమూత్ర విసర్జన సరైంది కాదని, తప్పనిసరిగా ఇంట్లో మరుగుదొడ్లనే ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నల్లగంటి నరసయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కృష్ణ కుమార్, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : మండలంలోని గోవింద్ పెట్, ఖానాపూర్ గ్రామాలలో బుధవారం స్వచ్ఛత ఈ సేవా పక్షోత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. గోవింద్ పెట్ పాఠశాల లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ కాంపిటేషన్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గోవింద్ పెట్ సర్పంచ్ బండమీది జమున గంగాధర్ ,ఎంపీటీసీ యల్ల రాజ్ కుమార్, సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్, పంచాయితీ సెక్రెటరీ సుకన్య, ఉన్నత ,ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇందర, పద్మావతి తదితరులు పాల్గొన్నారు..



ఆర్మూర్: గోవింద్‌పేట్‌లో..



మాక్లూర్‌లో...

ఖానాపూర్‌లో..

మండలంలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళా సంఘ అధ్యక్షురాలు బండి సాయమ్మ, స్రవంతి, మనూష, పద్మ, వనజ, కారోబార్, సుజాత పాల్గొన్నారు.

మాక్లూర్:మండల కేంద్రంలో స్వచ్ఛత హి వారోత్సవాలలో బాగంగా గ్రామపంచాయతీ అవరణంలో సర్పంచ్ అశోక్ కుమార్ అధ్వర్యంలో రంగోలి కార్యక్రమాన్ని బుదవారం నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినిలకు పిడి చందర్ నాయక్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ క్రాంతి, ఉప సర్పంచ్ దార్గల అనిత, మండల కో ఆప్షన్ మెంబర్ కొక హైమ్మద్, వార్డు మెంబర్లు లక్ష్మి నారాయణ, లక్ష్మన్, తిరుమల నర్సా గౌడ్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నేడు మిర్ధాపల్లిలో జోనల్ స్థాయికి ఎంపికలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఈనెల 21న గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిర్ధాపల్లి క్రీడా ప్రాంగణంలో ఆర్మూర్ రూరల్ జోనల్ లెవెల్ వాలీబాల్ టీమ్స్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించడం జరుగుతుందని మండలం విద్యాధికారి శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈఎంపికలు కన్వీనర్ శ్రీ కే శ్రీనివాస్ రెడ్డి , జీహెచ్ ఎం ఆర్మూర్ జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి రాజేష్ పిఈటి నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఎస్ జి ఎఫ్ అండర్-14, 17 బాలబాలికలు పాల్గొనాలని తెలిపారు. మండలంలోని ప్రైవేట్ స్కూల్స్, జడ్పీహెచ్ఎస్, కస్తూర్బా, మోడల్ స్కూల్ విద్యార్థులు బోనాఫైడే సర్టిఫికేట్ తీసుకొని పాల్గొనాలని యంఈఓ, పిడి శ్రీ వేముల నాగభూషణం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22న వేల్పూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పడగల్ క్రీడా ప్రాంగణంలో జరిగే జిల్లా స్థాయిలో పాల్గొంటారని పేర్కొన్నారు. తెలిపారు.

నకిలీవిత్తనాలతో నష్టపోయిన

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-ఆర్మూర్

నకిలీ విత్తనాల ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్ అన్నారు. కల్తీ విత్తనాల ద్వారా నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి కల్తీ కంపెనీలపై యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బుధవారం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించడం జరిగింది..

ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి బి దేవారం మాట్లాడుతూ ఆర్మూర్ డివిజన్ కేంద్రంలోని పిప్రి, మంథని, అందాపూర్ , కమ్మర్‌పల్లి మండలంలోని హాసకొత్తూర్ ఉప్లూర్ తదితర గ్రామాలలో కల్తీ విత్తనాల ద్వారా నష్టపోయిన పంటలను పరిశీలించామన్నారు.

కల్తీ విత్తనాలవల్ల పంటలను తీవ్రంగా నష్టపోయారని వారు అన్నారు

రాష్ట్ర ప్రభుత్వం కల్తీ విత్తనాలు అమ్మితే నేరం కింద పరిగణించి పీడీ యాక్ట్ కేసులను నమోదు చేస్తామని చెబుతున్న తరుణంలో దానికి భిన్నంగా నకిలీ కంపెనీలు పేరుతో వచ్చి రైతులను నట్టేట ముంచుతున్నారని వారన్నారు.

ఎకరానికి 25 నుండి 30 వేల వరకు పెట్టుబడి పెట్టడం పెట్టారన్నారు. పది సంవత్సరాల కిందట రాష్ట్ర ప్రభుత్వమే సహకార సంఘాల ద్వారా రైతులకు విత్తనాలను ఎరువులను పంపిణీ చేసిందని వారు అన్నారు. నేడు కంపెనీల యాజమాన్యాలకు విత్తనాలను అమ్ముకోమన్ని అనుమతులు ఇవ్వడం సరైనది కాదని అన్నారు. వ్యవసాయశాఖ అధికారుల క్షేత్రస్థాయి పర్యటన లేకపోవడం ద్వారా కల్తీ విత్తనాల అమ్మకం రోజురోజుకు పెరుగుతుందని వారన్నారు. వ్యవసాయ అధికారులు, నకిలీవిత్తనాల మాఫియా మిలాఖత్ అయి రైతులకు ముంచే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని స్పష్టం చేశారు.. అదేవిధంగా లికల్తీ (నకిలీ)విత్తనాలు అమ్ముతున్న కంపెనీలు కరిష్మా, బాహుబలి, అంకుర్ , వైగ్రో 11, యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుని కంపెనీలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాల ద్వారానే రైతులకు ఎరువులు, విత్తనాలను విక్రయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు పిట్లా గంగారాం, కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గంగాధర్ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సారా సురేష్, నాయకులు గంగన్న, రాజన్న, బాలయ్య, అఖిల భారత ప్రగతిశీల కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కిషన్ అశోక్, రాజేశ్వర్ గంగాధర్, కిషన్, అరవింద్, నరేందర్ అనిల్ సాయిలు బొట్ల రాజు నిఖిల్ విజయ్ మోహన్, చంద్రశేఖర్, అరుణ్, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

పెట్రోల్‌పోసి నిప్పు పెట్టిన భార్య రిమాండ్

భర్త వేధింపులు భరించలేక

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండలంలోని కోనాపూర్ లో వేధింపులు భరించలేక భర్తపై పెట్రోల్ నిప్పు పెట్టిన ఘటనలో భార్యను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ రాజశేఖర్ బుధవారం తెలిపారు. మండలంలోని కోనాపూర్ లో ఈనెల 11న అగ్ని ప్రమాదం జరిగి గుడిసెలో పడుకొని ఉన్న వేముల రాజుకు మంటలు అంటుకోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా వేముల రాజు తన భార్యను ప్రతిరోజు తాగడానికి డబ్బులు కావాలని కొడుతూ ఉండేవాడని, అ బాధ భరించలేక అతడు ఇంట్లో నిద్రపోతున్న సమయంలో ఆయనపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టింది. దీనిని అగ్ని ప్రమాదంగా చిత్రీకరించడానికి ప్రయత్నించింది. అగ్ని ప్రమాదం జరిగిన తీరుపై పోలీసులు రాజు భార్య వేముల సుజాతను అదుపులోకి తీసుకొని విచారించగా తన భర్త వేముల రాజును హత్య చేయుటకు ప్రయత్నించిందని తెలిసింది. ప్రస్తుతం బాధితుడు వేముల రాజు పరిస్థితి విషమంగా ఉందని, వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితురాలైన వేముల సుజాతను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని శంకర్ భవన్ పాఠశాలలో నగర మేయర్ దండు నీతు కిరణ్ పిల్లలకు కంటి అద్దాల పంపిణి చేశారు. ఈ మేరకు బుధవారం సూర్య హెల్త్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ దండు నీతూకిరణ్ మాట్లాడుతూ.. అన్ని అవయాల్లోకెళ్ల నయనం ప్రదానం అని, కంటిని చాలా జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఎప్పటి కప్పుడు కంటి పరీక్షలు చేసుకొని చూపు తగ్గకుండా జాగ్రత్త పడాలని సూచించింది. ఈ క్యాంపులో 324 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా 25 పిల్లలు దూరపు చూప తో బాధ పడుతున్నారని గుర్తించారని, ఇలా కాకుండా తొలి దశ లోనే గుర్తించి దృష్టి లోపాలను నిర్మూలించాలని సూచించారు. కార్యక్రమంలో సూర్య హెల్త్ ఆర్గనైజషన్ సి.ఓ. రాజేంద్ర, జిల్లా టిబి సి ఓ ఆర్డినేటర్ రవిగౌడ్, ఆప్తాల్మాలోజిస్ట్ శ్రీకాంత్, ప్రధానోపాధాయులు రమేష్ రెడ్డి, వినోద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అనాధ శవానికి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతక్రియలను చేశారు. నగరంలోని అసద్ బాబా నగర్ ముస్లిం శ్మశాన వాటికలో వారం రోజుల క్రితం అనారోగ్యంతో రైల్వే స్టేషన్ ప్రాంతంలో మతి చెందిన ఓ గుర్తు తెలియని ముస్లిం అనాధ శవానికి 4వ ఠాణా పోలిసుల అనుమతితో జమాతే ఇస్లామి హంద్ అలాగే మూమెంట్ ఫర్ పీస్, జస్టిస్ సమక్షంలో ముస్లింల మత సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలను నిర్వహించినట్టు సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు తెలిపారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామి హంద్ షేఖ్ హుస్సేన్ మరియు మూమెంట్ ఫర్ పీస్, జస్టిస్ అధ్యక్షుడు జమీర్ బాయ్, సయ్యద్ రఫి, అన్వర్, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు దారం గంగాధర్, ఈసి మెంబర్ కాసుల సాయితేజ, 4వ ఠాణా పోలిస్ సిబ్బంది ప్రసాద్, డా.సాజీద్ , మహ్మద్ మెహిజ్, మహ్మద్ జేహిరుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితమే మహిళ రిజర్వేషన్ బిల్లు

- ఎంపిటిసి కచ్చకాయల అశ్విని శ్రీనివాస్

నవతెలంగాణ- డిచ్‌పల్లి

ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితమే మహిళ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టారని ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి ఎంపిటిసి కచ్చకాయల అశ్విని శ్రీనివాస్ అన్నారు.బుధవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కల్వకుంట్ల కవిత చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కవిత మహిళ రిజర్వేషన్ వచ్చే వరకు నిర్విరామంగా కృషి చేశారని అన్నారు. పార్లమెంటు, శాసనసభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ ఆమోదం తెలిపినందకు కేంద్ర క్యాబినెట్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహిళా బిల్లుపై దేశవ్యాప్త చర్చకు తెర లేపి కవిత జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టిన సమయంలో కవితక్కకు మద్దతుగా పాల్గొన్నామని అన్నారు. ఇదే కాకుండా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు మహిళ బిల్లు ఆవశ్యకత ఎంతైనా ఉందనే విషయాన్ని తెలిసి వచ్చిందన్నారు. మహిళ లోకం గర్వపడేలా మహిళ రిజర్వేషన్ వచ్చే వరకు నిర్విరామంగా కృషి చేశారని, కవిత చేసిన ఈ పోరాట పటిమ మహిళలు జీవితాంతం గుర్తుంచుకుంటారని అశ్విని శ్రీనివాస్ పేర్కొన్నారు. దానిలో భాగంగానే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆగ మేఘాల మీద పార్లమెంట్లో వచ్చిందన్నారు. వెంటనే ఈ రిజర్వేషన్ను అమలు చేసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి పేర్క కరుణా, స్వప్న, సుజాత, మనెమ్మ , కచ్చకాయల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న మహిళలు

అధికారంలోకి రాగానే ప్రతి మహిళా ఖాతాలో డబ్బులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతీ మహిళా ఖాతాలో రూ.2వేల 5 వందలు వేయడం జరుగుతుందని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చౌట్‌పల్లి గ్రామంలో ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పల్లెపల్లెకు గుండె గుండెకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రజలను కలుసుకొని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతీ మహిళ ఖాతాలోకి నెలనెల రూ.2,500 నగదు బదిలీ కింద వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుల సంఘ భవనాలకు ప్రొసీడింగ్స్ కాపీలు అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన ఐదు కుల సంఘ భవనాలకు మంజూరైన నిధుల ప్రొసీడింగ్ కాపీలను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం ఆయా కులసంఘాల కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు బుధవారం వేల్పూర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో హాయ్ సంఘాల సభ్యులకు నిధుల మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. కృష్ణ యాదవ సంఘం, శాలివాహన కుమ్మరి సంఘం, విశ్వ బ్రాహ్మణ సంఘం, రజక సంఘం, వడ్డెర సంఘం, ముదిరాజ్ మీది వాడ సంఘం సంఘ భవనాల నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున నిధుల మంజూరు పత్రాలను అందించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రేగుంట దేవేందర్, రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పిప్పెర అనిల్, సంఘాల పెద్ద మనుషులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు

మొదలైన అన్నదానాలు

నవతెలంగాణ-ఆర్మూర్

గణపతి నవరాత్రులు వచ్చాయంటే చాలు చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అంతా సందడే. వీధి వీధిలో విగ్నేశ్వరుడి ప్రతిమలు ప్రతిష్టించి పూజలు మండపాల అలంకరణలో పోటీ పడతారు. భారీ విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్న పలు సామాజిక సేవా సంస్థలు, ఉపాధ్యాయులు సైతం పాఠశాలల్లో మట్టి గణపతులు తయారుచేసి పర్యావరణ రహితంగా జరుపుకోవాలని అవగాహన కల్పిస్తూ మన్ననలు పొందుతున్నారు. పట్టణంతో పాటు పెర్కిట్, మామిడిపల్లి తదితర చోట్ల బుధవారం అన్నదానాలు సైతం నిర్వహించారు.. వేర్వేరు ప్రాంతాల నుండి వచ్చి ఒకే దగ్గర, ఒక కుటుంబంలో కలిసి ఉంటున్న అపార్ట్మెంట్ వాసులు సైతం గణనాథునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పెర్కిట్ వినాయక అపార్ట్మెంట్‌లో నిర్వహించి కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పొద్దుటూరి రమణారెడ్డి సురేందర్ రెడ్డి నాగేష్ రెడ్డి కమిటీ సభ్యులు సత్యం రెడ్డి, దేవేందర్ గౌడ్ రాజేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పత్తిలో గులాబీ రంగు పురుగు సంకేతాల కోసం తనిఖీ

నవతెలంగాణ- నిజామాబాద్

ఇటీవల, పంజాబ్ రాష్ట్రంలో పత్తి విత్తిన కొన్ని ప్రాంతాలు గులాబీ రంగు కాయతొలుచు పురుగుల బారిన పడ్డాయి. ముందుగా విత్తిన పత్తి పంట 60 మరియు 80 రోజుల మధ్య వయస్సు ఉన్నందున, పత్తి సాగు చేసే రైతులు గులాబీ రంగు కాయతొలుచు పురుగు సమస్య ను సమర్ధవంతంగా ఎదుర్కోవటానికి అందుబాటులో ఉన్న అన్ని నిర్వహణ వ్యూహాలను ఏకీకృతం చేయడం చాలా ముఖ్యం. అప్పుడు మాత్రమే ఈ గులాబీ రంగు కాయ తొలుచు పురుగు సమస్య ను అంతం చేయగలరు. "గులాబీ రంగు కాయతొలుచు పురుగు, కాయ లోకి చొచ్చుకుపోతుంది. అందువల్ల బయటి నుండి దీనిని గుర్తించటం కష్టం. కావున రైతులు అప్రమత్తంగా ఉండడం, పూలు, పత్తి కాయ లను పరిశీలించడం ద్వారా గులాబీ రంగు కాయతొలుచు పురుగుల సంకేతాలను వెంటనే గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం మంచి ది" అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె. అన్నారు. ఆయన వెల్లడించే దాని ప్రకారం, ఈ ముప్పును ఎదుర్కో వడానికి స్వల్పకాలిక పత్తి రకాలను అవలంబించడం, ఈ పురుగుల అభివృద్ధి నిరోధించడానికి పంట మార్పిడి విధానం అనుసరించటం, పంట అవశేషాల ను నాశనం చేయటం మరియు నత్రజనితో కూడిన ఎరువులను మెరుగ్గా వినియోగించటం వంటివి చేయడం ద్వారా ముప్పు తప్పించుకోవచ్చు.

నెట్ నిర్వాహకులు వేధిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయండి

● ఎస్ఐ

నవతెలంగాణ-భిక్కనూర్

ఇంటర్నెట్ కనెక్షన్ ఇస్తానని డబ్బులు వసూలు చేసి వినియోగదారులకు కనెక్షన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. భిక్కనూర్ మండలంలో ఇంటర్నెట్ కనెక్షన్ ఇస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసి కనెక్షన్ ఇవ్వకుండా వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం అందిందని ఎవరైనా ఫిర్యాదు ఇస్తే సంబంధిత ఇంటర్నెట్ కనెక్షన్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డబ్బులు వసూలు చేసిన ఇంటర్నెట్ కనెక్షన్ నిర్వాహకులు వినియోగదారులకు ఇబ్బందులకు గురి చేయవద్దని పోలీసులు సూచించారు.

కామారెడ్డికి తరలిన అంగన్‌వాడీలు

నవతెలంగాణ-జుక్కల్



మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, హెల్పర్లు బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీఐటీయూ పిలుపు మేరకు సమ్మె చేసేందుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు సుమలత, లక్ష్మీ మాట్లాడుతూ.. న్యాయమైన 26 డిమాండ్లను రిటైర్మెంట్, బెనిఫిట్ జీతంలో సగం ఇవ్వాలని, జీతం ఇరువై ఆరు వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, బీమా పథకం వర్తింపచేయాలని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి సమ్మె చేసేందుకు టీచర్లు, హెల్పర్లు తదితరులు తరలివెళ్లారు.

సింహగర్జన సభ విజయవంతం చేద్దాం

● మున్నూరు కాపు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకుల పిలుపు

నవతెలంగాణ-మద్నూర్/బిచ్కుంద

ఈనెల 21న బిచ్కుంద మండల కేంద్రంలోని బండయప్ప ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే జుక్కల్ నియోజకవర్గం స్థాయి మున్నూరు కాపుల సింహగర్జన సభను విజయవంతం చేద్దామని అన్ని పార్టీలకు చెందిన మున్నూరు కాపుల నాయకులు పిలుపునిచ్చారు బుధవారం మండల కేంద్రంలో గల మున్నూరు కాపు సంఘం భవనంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ధరాస్ సురేష్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ గంగాధర్, మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాకల్‌వార్ విజయ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు గంపల గంగాధర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణ పటేల్, యూత్ నాయకులు తెప్ప తుకారం, యువ నాయకుడు గడ్డి తుకారాం పాల్గొని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సింహగర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆల్ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. మున్నూరు కాపులు ఐక్యమత్యంగా ముందుకు సాగడానికి పార్టీలో కచ్చితంగా సంఘాన్ని



మద్నూర్ : మాట్లాడుతున్న నాయకులు

అభివృద్ధి పరుస్తూ డిమాండ్ల సాధనకు మున్నూరు కాపులమంతా పార్టీలకతీతంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. సింహం గర్జన సభ విజయవంతానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు నడుం బిగించారు. సభ విజయవంతం చేయడమే కాకుండా ప్రభుత్వ పరంగా మున్నూరు కాపులకు అందవలసిన సంక్షేమ ఫలాలు సాధించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గ్రామ అధ్యక్షులు డాక్టర్ బండివార్ విజయ్, జనరల్ సెక్రెటరీ సందూర్‌వార్ హనుమాన్లు, కోశాధికారి ఖైదల్వార్ చందర్ తదితరులు పాల్గొన్నారు.



బిచ్కుందలో..

బిచ్కుంద :మండల కేంద్రంలోని బండాయప్పా కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించనున్న జుక్కల్ నియోజకవర్గ స్థాయి మున్నూరు కాపు సింహ గర్జనను విజయవంతం చేయాలని జుక్కల్ నియోజకవర్గంలోని మున్నూరు కాపు సంఘాల అధ్యక్షులు, కులస్తులు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా చలో బిచ్కుంద, మున్నూరు కాపు సింహ ఘర్జన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. జుక్కల్ నియోజకవర్గ స్థాయి మున్నూరు కాపు సింహ గర్జనకు రాష్ట్రస్థాయి నాయకులతో పాటు మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవన్న పటేల్, రాష్ట్ర అపెక్స్ కమిటీ అధ్యక్షులు పుటం పురుషోత్తమరావు పటేల్, మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల శాఖ చైర్మన్ వీరమల్లు ప్రకాష్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బాజిరెడ్డి జగన్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మామిళ్ళ అంజయ్య, తెలంగాణ మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆకుల లలిత, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్, మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, ఉమ్మడి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దఫేధార్ రాజు, ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొంటారని ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని మున్నూరు కాపు కుల బాంధవులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గంలోని మున్నూరు కాపు సంఘం నాయకులున్నారు.

గణేష్ మండలి వద్ద అన్నదానం

నవతెలంగాణ-బోధన్

సాలూరా మండల కేంద్రంలోని శ్రీ సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో సోమేశ్వరం మందిరం వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు సాయన్న, రమేష్, రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానంలో పాల్గొన్న గ్రామస్తులు

కలెక్టరేట్ తరలిన అంగన్‌వాడీలు



కలెక్టరేట్‌కు వెళ్తుండగా.. అంగన్‌వాడీలు

నవతెలంగాణ-పిట్లం

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని చేపట్టిన సమ్మె బుధవారం 10వ రోజుకు చేరడంతో కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించి వెంటనే తమకు న్యాయం చేయాలని కోరారు. కనీస వేతనముగా రూ.26 వేలు చెల్లించి, కార్మికులు అందించే పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రాధా, అన్నారం అనురాధ, జంగం సుమలత, శోభ, కారేగాం అనురాధ, గంగామణి, బాలమణి, విజయలక్ష్మి, సుజాత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-రెంజల్



బహుమతులు అందజేస్తున్న సర్పంచ్

మండల కేంద్రమైన జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు సమక్షంలో విద్యార్థిని విద్యార్థులు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించగా, గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్పంచ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ సమీ, రెంజల్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

27 ఏండ్లుగా 13 రోజులు నిత్యాన్నదానం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని బొప్పాజీవాడి గ్రామంలో గత 27 సంవత్సరాల నుంచి ఆ ఊరిలో ఒకే గణనాథుడిని ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. దుపా, దీప నైవేద్యాలతో 13రోజులు ప్రత్యేక పూజలు చేస్తారు. ఆ 13 రోజులూ అన్నదానం పెద్ద ఎత్తున చేపడతారు. దీని కోసం గ్రామపెద్దలు, మహిళలు, యువత అందరూ కట్టుబడి ఉండి నిమజ్జనం వరకు ఏకతాటిపై ఉండి ఈ గణపతి ఉత్సవాలు విజయవంతం చేస్తున్నట్టు సర్పంచ్ శివాజీ రావు అన్నారు.

రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ మృతి

● పాడే మోసిన ఎమ్మెల్యే షిండే, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్



పాడేమోస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని పెద్దఎక్లార గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఎస్.ఈశ్వర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆయన మృతి పట్ల జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోశారు. ఎమ్మెల్యేతో పాటు మద్నూర్ సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌పటేల్ డ్రైవర్ మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ ఎమ్మెల్యేతో పాటు చైర్మన్ పాడే మోశారు.

ఇండ్లకు పంపాలని ఇబ్బంది పెట్టొద్దు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

రేషన్‌కార్డు వేలిముద్రతో అప్డేట్ చేయడం కోసం ఇంకా నెలరోజులపైన సమయం ఉందని కావున విద్యార్థినులను ఇండ్లకు పంపించాలని పాఠశాల యజమాన్యాన్ని ఇబ్బంది పెట్టొద్దని విద్యార్థినుల రేషన్ కార్డు అప్డేషన్ దసరా సెలవులకు విద్యార్థినులను ఇండ్లకు తీసుకొని వెళ్ళినప్పుడు మాత్రమే చేయించుకోవాలని ప్రిన్సిపాల్ నళిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



ప్రిన్సిపాల్

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-సదాశివనగర్



తీర్మానం పత్రం అందజేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సదాశివనగర్ మండలంలోని కుప్రియాల్ గ్రామంలోని రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. 2018 ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి 2000 వేల కోట్లు నిధులు ఇవ్వాలని కోరారు. తీర్మానం కాపీని జిల్లా రెడ్డి కార్పొరేషన్ వైస్ ప్రెసిడెంట్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సంఘం ప్రతినిధులు రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎలేటి భూంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల సంఖ్య పెరిగింది

● ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● ఎస్సై కోనారెడ్డి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

సైబర్ నేరగాళ్ల సంఖ్య పెరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కోనారెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఎస్ఐ కొనారెడ్డి పోలీస్ సిబ్బంది కలిసి మండల, పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందన్నారు. మహిళలు, పిల్లలే లక్ష్యంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ వివిధ రకాల వేధింపులకు గురిచేస్తున్నారని వివరించారు. ఆన్‌లైన్లో ఎన్నో రకాల యాప్‌ల ద్వారా వివిధ షాపింగ్‌లు, ఉద్యోగాలు, లావాదేవీలు తదితర అవసరాల నిమిత్తం విరివిగా ఆన్‌లైన్ సేవలను వినయోగించడం పెరిగిందన్నారు. దీన్ని ఆసరా చేసుకొని సైబర్ నేర స్థులు లోన్లు ఇస్తామని, తక్కువ ధరకు వస్తువులు, వాహనాలు ఇస్తామని చెప్పి డేటా సేకరించి బ్యాంకుల్లో ఉన్న నగదును కాజేసి తిరిగి వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేరాల బారిన పడకుండా పోలీస్ శాఖ సైబర్ కాంగ్రెస్, ఉమెన్ సేఫ్టీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యా వ్యవస్థల్లో ఆన్‌లైన్ భద్రత కల్పించడంతో పాటు సైబర్ నేరాలను నియంత్రించేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సైబర్ నేరాలు నియంత్రించడంలో ఉపాధ్యాయులు తమవంతు బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, కానిస్టేబుల్ రమేష్, హెూంగార్డ్ గౌరీ, రవి, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

పోగొట్టుకున్న ఫోన్ అందజేత



ఫోన్ అప్పగిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని ఖండేభల్లూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ఇంటి నుంచి బిచ్కుంద వెళ్తున్న క్రమంలో ఫోన్ పోగోట్టుకున్నారు. ఫోన్ పోయిందని జుక్కల్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. యాప్ ద్వారా ఫోన్ ట్రాక్ చేసి పట్టుకొని బాధితుడికి బుధవారం సమాచారం అందించి జుక్కల్ పీఎస్ పిలిపించి బాధితునికి అందించారు.

ముదిరాజ్ ధర్మ యుద్ధం ర్యాలీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-దోమకొండ

హలో ముదిరాజ్ చలో కామారెడ్డి ముదిరాజ్ ధర్మ యుద్ధం ర్యాలీని విజయవంతం చేయాలని దోమకొండ పెద్దమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పున్న లక్ష్మన్ అన్నారు. మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో హలో ముదిరాజ్ చలో కామారెడ్డి ధర్మ యుద్ధం వాల్‌పోస్టర్‌లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దమ్మ ఆలయం కమిటీ అధ్యక్షులు పున్న లక్ష్మన్ మాట్లాడుతూ ఈ నెల 25న కామారెడ్డి జిల్లా కేంద్రంలో హలో ముదిరాజ్ చలో కామారెడ్డి ముదిరాజ్ ధర్మ యుద్ధం ర్యాలీని లక్ష మందితో నిర్వహించబోతున్నామని, ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. ముదిరాజ్ జాతి కుల సభ్యులు ఐకమత్యంతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహా సభ రాష్ట్ర కార్యదర్శి అబ్రబోయిన స్వామి, ముదిరాజ్ సంఘం సభ్యులు అబ్రబోయిన రాజేందర్, భూపాల్ విజయనందు, మధు, నర్సింలు, రమేష్, బోయిని సత్యం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

మండల పరిషత్ కాంప్లెక్స్‌లో గ్రంథాలయం ఏర్పాటు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని శిథిలావస్థలోనున్న గ్రంథాలయాన్ని తొలగించి నూతన భవన నిర్మాణం చేపడుతుండడంతో, తాత్కాలికంగా మండల పరిషత్ కాంప్లెక్స్‌లో అద్దెకు గది తీసుకొని అక్కడ గ్రంథాలయం ఏర్పాటు చేసినట్టు గ్రంథపాలకుడు పేర్కొన్నారు. పాఠకులు ఈ విషయాన్ని గ్రహించి మండల పరిషత్ కార్యాలయంలోని కాంప్లెక్స్‌కు వెళ్లాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రెంజల్

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంటుందని, నీలా పాఠశాలకు నూతనంగా విచ్చేసిన ఇల్తెపు శంకర్ స్పష్టం చేశారు. మండలంలోని నీలా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గత ఎనిమిది సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించి రుద్రూర్ బాలుర పాఠశాలకు బదిలీపై వెళ్లిన కట్ట శ్రీనివాస్‌రావును పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. గత ఎనిమిది సంవత్సరాలుగా శ్రీనివాసరావు తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడమే కాకుండా, అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయుల మనసును దోచుకున్న శ్రీనివాసరావు ఆదర్శనీయుడని ఆయన కొనియాడారు. ఈ వీడ్కోలు సభలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు కంటతడి పెట్టడం పలువురిని కలచివేసింది. ఈ సందర్భంగా కట్ట శ్రీనివాసరావు దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ గడ్డం స్వప్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాఘవేందర్, రామ్‌చందర్, పిఆర్‌టియు మండల అధ్యక్ష కార్యదర్శులు సోమలింగం గౌడ్, సాయిరెడ్డి, రెంజల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, తాడిబిలోలి ప్రధానోపాధ్యాయురాలు రేఖ, ఉపాధ్యాయులు అబ్బయ్య, శ్రీనివాస్, తాహెర్, గులాం హైమద్, గైని శ్రీనివాస్, ఆనంద్, సురేష్, నరసింహారెడ్డి, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా మంచినీటి ట్యాంక్ ప్రారంభం



ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండలంలోని భవానిపేట్ గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన మంచినీటి ట్యాంకును సర్పంచ్ మద్దెల రాజు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వార్డు సభ్యుల నీటి ఎద్దడి తీర్చేందుకు ముందుకు వచ్చినా రిలయన్స్ ఫౌండేషన్‌కు వార్డు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆశన్నగారి రమేష్‌గౌడ్, వార్డు సభ్యులు సాయాగౌడ్, పుల్లూరి నర్సింలు, సెక్రెటరీ పర్వీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పిట్లం

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన పోతిరెడ్డిపల్లి (రూమ్ తాండ) కల్వర్టు దగ్గర చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గుల జెల్లా బాలయ్య (60) సెప్టెంబర్ 17న తన బంధువులైన గౌరారం గ్రామానికి వెళ్తొస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినప్పటికీ మంగళవారం ఉదయం పోతిరెడ్డిపల్లి (రూమ్ తాండ) దగ్గర ఉన్న కల్వర్టుపై బాలయ్యకు చెందిన టీవీ ఎక్సెల్ కనిపించడంతో ఆ ప్రాంతంలో వెతక సాగగా కల్వర్టు లోపల బాలయ్య చనిపోయి ఉన్నాడు. అతని మృతదేహం పాక్షికంగా ఉబ్బి చర్మముపై బొబ్బలు వచ్చి ఉన్నాయని తెలిపారు. తన భర్త మరణంపై అనుమానం ఉన్నదని మృతుని భార్య ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా మృతునికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



అనుమానాస్పదస్థితిలో పడిఉన్న మృతదేహం

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-వర్ని



కాంగ్రెస్‌లో చేరుతున్న యువకులు

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కులకర్ణి సురేష్ బాబా సమక్షంలో కోకల్‌దాస్ తాండ వివిధ పార్టీల నాయకులు రవీంధర్ అలియాస్ గబ్బర్ సింగ్, జాదవ్ శివాజీ, దోలోత్ రాము, సాపులె గణేష్, చౌహన్ శ్రీను, సైడిమల్ గ్రామానికి చెందిన నాయకులు మెరుగు నర్సింహులు, సమేల రవి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు విఠల్ పటేల్, మైనారిటీ సెల్ మండలాధ్యక్షులు శంషుద్దీన్, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు శనిగరం కిషన్, బీసీ సెల్ మండలాధ్యక్షులు నారెడ్ల సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి రూప్‌సింగ్, మాజీ వార్డుమెంబర్ హన్మంతరావు, జంగం శివ కుమార్, దర్శనం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని శక్కర్‌నగర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బీజేపీ రాష్ట్ర నాయకులు అడ్లూరి శ్రీనివాస్ బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ ధర్మపురి అర్వింద్ తన ఎంపీ నిధులు మంజూరి చేయడం వలన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో తాలూక హరిజన సంఘం అధ్యక్షులు జ్ఞానేశ్వర్, పెద్దలు భూమయ్య, గంధమాల చంద్రయ్య, శ్రీనివాస్, రవికుమార్, మల్లయ్య, రాజయ్య పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న శ్రీనివాస్

నేడు మండల సమాఖ్య మహాజన సభ

• సెర్ప్ ఏపిఎం కుంట గంగారెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని మండల సమాఖ్య భవనంలో గురువారం మండల మహిళా సమాఖ్య వార్షిక మహాజన సభను నిర్వహిస్తున్నట్లు సెర్ప్ ఎపిఎం కుంట గంగాధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే మహాజన సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి 29 గ్రామ మహిళా సమాఖ్య పాలకవర్గ సభ్యులు, గ్రామ సమాఖ్య సహాయకులు, సెర్ప్ సిబ్బంది, మండల సమైక్య సిబ్బంది హాజరుకావాలని కోరారు. మండల ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు అతిథులుగా హాజరవుతారని వెల్లడించారు. సమావేశంలో గత సంవత్సరం వార్షిక ప్రగతి నివేదిక, రాబోయే సంవత్సరం వార్షిక ప్రణాళిక, మహిళా బిల్లు పట్ల ధన్యవాదాలు తీర్మానం, మొదలగు అంశాలు ఉంటాయని అందరూ సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

గంజాయి కేసులో ఇద్దరి రిమాండ్

నవతెలంగాణ-ముప్కాల్

నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని నల్లూరు గ్రామ శివారులో గంజాయిని అమ్ముతున్న ఇద్దరిని పట్టుకున్నట్టు ఎస్ఐ భాస్కర చారి బుధవారం తెలిపారు. నిందితులు కొత్తపల్లి గ్రామానికి చెందిన క్యాతం అచ్యుత్ రెడ్డి, జైడి మల్లికార్జున రెడ్డిగా గుర్తించామన్నారు. వీరిని విచారించగా గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ చిన్న చిన్న ప్యాకెట్‌లు చేసి అమ్ముతున్నట్టు విచారణలో ఒప్పుకున్నారని చెప్పారు. కేసు నమోదు చేసి నిందితులను డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి 300 గ్రాముల ఎండు గంజాయి, ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం పరుచుకున్నట్లు పేర్కొన్నారు. నిందితులను కోర్టు ముందు ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

కళాశాలకు ఫర్నీచర్ వితరణ



ఫర్నీచర్ వితరణ చేసిన యువజన సంఘం సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కమ్మర్ పల్లికి చెందిన వివేకానంద యువజన సంఘం సభ్యులు రూ.12వేల విలువైన ఫర్నిచర్ (బీరువా) వితరణగా అందజేశారు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ చిరంజీవికి బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చిరంజీవి మాట్లాడుతూ బీరువాను వితరణ చేయడం పట్ల యువజన సంఘం సభ్యులను అభినందించారు కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు గోపి, నరసింహ స్వామి, యువజన సంఘం సభ్యులు నీలి తేజ, గుండోజి ప్రభాకర్, మహర్షి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు కష్టపడితే రాష్ట్రంలో అధికారం మనదే

• జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి



పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్న మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో కష్టపడి పని చేస్తే ఈసారి తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని చౌట్ పల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని తుక్కుగూడలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. తెలంగాణ దశా దిశను మార్చే సభగా తుక్కుగూడ సభ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూనే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే కార్యక్రమాలను గడప గడపకు చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు నాగేంద్ర బాబు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుమేడిపల్లి రిక్విత్, చౌట్ పల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులుగా

• సయ్యద్ నియమాత్ అలి



నియామకపత్రం అందజేస్తున్న భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

డాక్టర్ భూపతి రెడ్డి ఆధ్వర్యంలో మండలం మైనార్టీ సెల్ యువజన విభాగం అధ్యక్షులుగా సయ్యద్ నియమత్ అలీ డాక్టర్ భూపతి రెడ్డి డీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడీ నియమక పత్రం అందజేశారు. నిజామాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యువజన విభాగం అధ్యక్షులు ఉమ్మజి నరేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైడి చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి వసంతరావు, మండల యువజన విభాగం అధ్యక్షులు సొప్పరి వినోద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సైకిల్ టెక్ అక్బర్, యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు ప్రణయ్, మధు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ - ముప్కాల్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2023-24 సం"గాను పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ రోహిత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సి, ఎస్టీ, సన్నకారు రైతులు, 5 ఎకరాలలోపు ఉన్న పట్టాదారులు,ఉపాధిహామీ జాబ్ కార్డులు, బోర్ బావి ఎలక్ట్రిసిటీ ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. మామిడి, జామ, ద్రాక్ష, బత్తాయి, కొబ్బరి, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, సపోట, సీతాఫలం, నిమ్మ, మునగ, అల్లోనేరోడ్, ఆయిల్ ఫామ్ పంటలకై గ్రామ పంచాయతీ తీర్మాణంతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డ్ జిరాక్స్, బ్యాంకు ఖాతా, పట్టాదారు పాస్ బుక్, ఉపాధిహామీ జాబ్ కార్డు, పాన్ కార్డులు, 3 ఫొటోలతో స్థానిక పంచాయతీ సెక్రటరీ, ఏఈఓలు లేదా ఏపీవోను సంప్రదించి దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

మోడల్ స్కూల్స్ హాస్టల్ సిబ్బంది వేతనాలను వెంటనే చెల్లించాలి

• కనీస వేతనాలు అమలు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మోడల్ స్కూల్ హాస్టల్స్ సిబ్బంది వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ హాస్టల్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ... మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ వర్కర్లకు నాలుగు నెలలుగా



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. తక్షణమే పెండింగ్ వేతనాలను విడుదల చేసి ప్రతి నెల మొదటి వారంలో వేతనాల అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. నిర్దిష్ట జాబ్ చార్ట్, ఎనిమిది గంటల పనివిధానం అమలు చేయాలన్నారు. కేజీబీవీ సిబ్బంది లాగానే, ప్రతినెల మొదటి వారంలోనే వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి వేతనాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మోడల్ స్కూల్ హాస్టల్స్‌కి స్కావెంజర్ పోస్టులను మంజూరు చేయాలన్నారు. హాస్టల్ నిర్వహణ బాధ్యతలను కేజీబీవీ ఎస్ఓల నుండి రిలీవ్ చేసి, మోడల్ స్కూల్ కేర్ టేకర్లకు అప్పగించాలన్నారు. ఏఎస్ఎంల నైట్ డ్యూటీలను వారానికి రెండు రోజులకు కుదించాలన్నారు. మొత్తం హాస్టల్స్ సిబ్బందికి వీక్లీ ఆఫ్ అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ హాస్టల్స్ సిబ్బంది ప్రశాంతి, సుజాత, స్వరూప, మానస, సుచేంద్ర, సునంద, శైలజ, శిరీష, పద్మ, శాంతి, శారద, హారిక, సుకన్య, గంగామణి, కమల, లత తదితరులు పాల్గొన్నారు.

'గ్యారంటీ'లతో బీఆర్ఎస్ నాయకుల్లో గుబులు

• జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

నవతెలంగాణ-భీంగల్

ఈ నెల 17న రాష్ట్ర రాజధాని హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరి సభలో అగ్ర నేత సోనియా గాంధీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలతో టిఆర్ఎస్ పార్టీ నేతల్లో గుబులు ప్రారంభమైందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు బొద్దుల స్వామి అధ్యక్షతన పట్టణ కేంద్రంలోని ఎల్ జె ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పార్టీ నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీ స్కీమ్‌తో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని బెంబేలెత్తిపోయిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలు ఆచరణకు సాధ్యం కావంటూ అబద్ధపు ప్రచారానికి తెర లేపారని, ప్రజలెవరు వారి మాటలను నమ్మే పరిస్థితులు లేవని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతినెల 2500 రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తుందని తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిసుందని, రైతు భరోసా పథకం ద్వారా కౌలు రైతులకు కూడా ప్రతి ఏటా 15 వేలు, భూమిలేని వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు సంవత్సరానికి అందజేస్తుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం, ఐదు లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని అందజేస్తుందని తెలిపారు. యువ వికాసం ద్వారా విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తుందని అన్నారు. చేయూత పథకం ద్వారా 4000 రూపాయల నెలవారి పింఛను అందిస్తుందని, 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా అందజేస్తుందని తెలిపారు.



మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

ఎన్నికల లబ్ధి కోసమే డిపో నాటకం

ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఓట్ల కోసమే భీంగల్ బస్ డిపోను పున ప్రారంభించారని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. మంత్రికి నిజంగా వారికి బస్సు డిపోను ఏర్పాటు చేయాలని చిత్తశుద్ధి ఉంటే బస్సు డిపోకు మేనేజర్, కార్యనిర్వాహక సిబ్బంది, ఇతరత్రా సిబ్బందిని నియమించి బస్సు డిపోకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిన తర్వాత ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జీవన్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జేజే నరసయ్య, ఎన్ఎస్‌యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్, డిసిసి డెలిగేట్ కుంట రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కే.రాజు, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు గోపాల్ ,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కల్పనా దేశాయ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్ర , మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు హఫీజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వాక మహేష్, మైనారిటీ జిల్లా కార్యదర్శి రఫీ, కిసాన్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం అవినాష్ ,టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహేష్, నితీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రూ.23 లక్షల నిధులు మంజూరు

• హర్షం వ్యక్తం చేస్తున్న కుల సంఘాల సభ్యులు



ఎమ్మెల్యే బాజిరెడ్డికి బొకే అందజేస్తున్న కులసంఘాల సభ్యులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన ఐదు కుల సంఘాలకు గాను ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ 23 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఐడీసీఎంఎస్ చైర్మెన్ సాంబార్ మోహన్, సర్పంచ్ నోముల విజయ లక్ష్మి లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ నివాస గృహంలో ఆయన్ను కలిశారు. గ్రామంలోని మందుల సంఘం కమ్యూనిటీ భవనానికి 5 లక్షలు, మాల సంఘానికి 5 లక్షలు, మాదిగ సంఘానికి 5 లక్షలు, నోముల సంఘానికి 5 లక్షలు, ముస్లిం సంఘానికి 3 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే ప్రొసీడింగ్స్ కాపీ లను అందజేస్తానని వివరించారు. కుల సంఘాలకు నిధులు మంజూరు చేసిన రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేకు పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూసని అంజయ్య , ఆయా కులా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కారు గుర్తుకే ఓటేస్తాం

• మంత్రి ప్రశాంత్ రెడ్డికి అండగా ఉంటాం కులసంఘాల తీర్మానం

నవతెలంగాణ-భీంగల్

కారు గుర్తుకే ఓటు వేసి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మరోసారి అండగా నిలుస్తామని మండలంలో పల్లికొండ గ్రామంలోని గంగం, చిన్నఎనుపోతుల, గొల్లకురుమ, పరిపూర్ణానంద, ముచ్కూర్ గ్రామంలోని శాలివాహన కుమ్మరి, మున్నూరు కాపు ఏ1, మేదరి మహేంద్ర , మత్స్య పారిశ్రామిక , యాదవ, పద్మశాలి సంఘాలు సభ్యులతో సహా కలిసి తీర్మానాలు చేశారు. ఈతీర్మానం కాపీలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ గునవీర్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గెలుపుకు మరోసారి ముందు నిలుస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పల్లికొండ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారి పెద్ది గణేష్, సర్పంచ్ ఎనుపోతుల



తీర్మానం కాపీ అందజేస్తున్న కులసంఘాల సభ్యులు

యమునా గంగారం, ఉప సర్పంచ్ ప్రశాంత్, ఎంపీటీసీ ఏశాల కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎంఏ షఫీ, నాయకులు గంగం కిషన్, గంగం అజయ్, దేవనపల్లి సుమన్ పిండి అశోక్, ముచ్కూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంతం గంగ గౌడ్, సర్పంచ్ బండి జ్యోతి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఓజ్జం భూమేష్, ఎంపిటిసి లారీ రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రూ.19.30 లక్షలకు 226 వాహనాల వేలం

• నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్



సీపీ సమక్షంలో నిర్వహిస్తున్న వేలంపాట

226 వాహనాల బహిరంగ వేలం పాట పోలీస్ కమిషనర్ సత్య నారాయణ ఆధ్వర్యంలో బుధ వారం నిర్వహించారు. సుమారు 19.30 లక్షల రూపాయ లకు వేలం పలికిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ చెప్పారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని ఆచూకీ లేకుండా వదిలివేసి వెళ్లిన వివిధ రకములైన మోటార్ సైకిళ్లు, ఆటోలు మొత్తం (226) వాహనాలను పోలీస్ లైన్, ఎల్లమ్మ గుట్ట, నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్‌లో వేలం నిర్వహించారు. వేలం సీపీ సమక్షంలో మూసా అండ్ కంపెనీ టీం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. గతంలో 289 వాహనాలను వేలం నిర్వహించగా 16 లక్షల రూపాయలు రావడం జరిగింది. ఇప్పుడు వేలం 226 వాహనాలకు నిర్వహించగా దాదాపు 19.30 లక్షల రూపాయల వరకు రావడం జరిగింది. వేలానికి హైదరాబాద్, గుంటూరు, కాకినాడ, నిర్మల్, నిజామాబాద్ చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు పాల్గొన్నారు. వేలంలో నిజామాబాద్ డిప్యూటీ పోలీస్ కమీషనర్ (ఎల్ అండ్ ఓ) ఎస్. జయ్ రామ్ , అదనపు డి.సి.పి (ఎ.ఆర్) గిరిరాజు, నిజామాబాద్ ఏసిపి కిరణ్ కుమార్, ట్రాఫిక్ ఎ.సి.పి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆంప్లిఫైర్, సౌండ్ బాక్స్ విరాళం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సిబ్బంది ప్రతిష్ఠించిన గణపతి మండపానికి ఆసుపత్రి (ఇంచార్జ్ నర్సింగ్ సూపరింటెండెంట్) పార్వతి సాయి ప్రసాద్ దంపతులు 30 వేల రూపాయల విలువ చేసే మైక్ సెట్, అంప్లిఫెయిర్, సౌండ్ బాక్స్ ను విరాళంగా అందించారు. దానిని బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ చేతుల మీదుగా గణపతి మండప నిర్వాహకులకు ఇచ్చారు. దీనిని ఆసుపత్రిలో కార్యక్రమాలకు వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సంతోష్ కుమార్, అరుణ, భారతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల తనిఖీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల లో బుధవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యం. యాదగిరి పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశల లోని వివిధ విభాగాలలో బోధనా తీరును పరిశీలించారు. అనంతరం మాస్ కమ్యూనికేషన్ కంప్యూటర్ ల్యాబ్ ని,ఆర్గానిక్ ఫార్మసిటికల్ కెమిస్ట్రీ ల్యాబ్ లను, బోటనీ, బయోటెక్నాలజీ ల్యాబ్ లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈసందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్క ల్యాబ్ ఉన్న పరికరాలు, కెమికల్స్ విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా చూడాలని అధ్యాపకులకు సూచించారు.అలాగే ప్రతి క్లాస్ రూమును శుభ్రంగా ఉంచాలని క్లాస్ రూమ్లలో ఫ్యాన్లు, ట్యూబ్లైట్లను ఉండేలా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి అందేశించారు. తనిఖీలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ బాలకిషన్, డాక్టర్ జావీరియా ఉజమా, డాక్టర్. కిరణ్మయి, డాక్టర్. పున్నయ్య డైరెక్టర్ ఆఫ్(పి ఆర్వో) కేర్ టేకర్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజేషన్ చేయాలి

• ఎన్ఎస్‌యూఐ



బోధనేతర సిబ్బందికి మద్దతు తెలుపుతున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

యూనివర్సిటీలో బోధనేతర సిబ్బంది తమను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ గత 5 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న వారికి నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యుఐ) యూనివర్సిటీ అధ్యక్షుడు కే.శ్రీశైలం బుధవారం మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీలో బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజేషన్ చేయాలని, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని ప్రజాప్రతినిధులు ప్రభుత్వం ౧-దష్టికి తీసుకెళ్లాలని కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ -39 ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కానీ ఈ బోధనేతర సిబ్బందికి ఇవ్వడం లేదన్నారు. యూనివర్సిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించాలని వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు మహేష్, రాజేందర్, శివకుమార్, బోధనేతర సిబ్బంది చౌహన్, రమేష్, సుధీర్, నవీన్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | సెప్టెంబర్ 21, 2023 | www.navatelangana.com

కళ్యాపూర్‌లో ఘనంగా పోషణ వారోత్సవాలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో రెండు అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు, మహిళలకు అవగాహన కల్పించినట్టు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీలరాణి తెలిపారు. పౌష్టికాహారమైన పాలు, గుడ్లు, బాలామృతంతో పాటు, ఆకుకూరలు కాయగూరలు పండ్లు ప్రదర్శనలో వారికి అవగాహన కల్పించారు. గర్భిణీ బాలింత మహిళలు వేడి వేడి అన్నంతో పాటు, పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రాలలోని గర్భిణీ బాలింత మహిళలు ఆహారాన్ని తీసుకుంటే వారు ఆరోగ్యంగా ఉంటారని ఆమె పేర్కొన్నారు. పోషణ వారోత్సవాల్లో భాగంగా రాగి జావా, జొన్న జావాలలో బెల్లం కలిపి అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఎత్తు, బరువులను కొలిచి వారికి తగిన పోషకాహారాన్ని అందించాలని ఆమె అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

- పరిశీలించిన నాయకులు

నవతెలంగాణ-బోధన్

మండలంలోని ఊటీపల్లి గ్రామంలో ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ మంజూరి చేసిన 88 లక్షల రూపాయల నిధులతో ఊటీపల్లి బస్టాండ్ నుంచి పాత ఊరి వరకు బుధవారం బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, సర్పంచ్ కృష్ణ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎన్నో కోట్ల రూపాయలను నిధులను కేటాయిస్తుందని అన్నారు. అలాగే ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ బోధన్ నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం చేపడుతున్న బీటీ రోడ్డు పనులు నాణ్యతతో చెయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట సొసైటీ వైస్ చైర్మన్ బోయి తిరుమలేష్, డైరెక్టర్స్ పోతరెడ్డి, బేగరి అశోక్, నాయకులు సుమన్, రసూల్, వికార్, గ్రామపెద్దలు చామకుర సాయరెడ్డి, కొత్తింటి సాయిలు, సుంకరి భాస్కర్, తడపు రవి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే

సమాచారం ఇవ్వాలి



మాట్లాడుతున్న ఏసీపీ కిరణ్‌కుమార్

- ఏసీపీ కిరణ్‌కుమార్

నవతెలంగాణ-వర్ని

గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒడ్డేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మట్లాడుతూ.. ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. పట్టణ, గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా? అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామాలుగా చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలలచే విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్‌లేని 56 వాహనాలు సీజ్ చేశారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి వాహనాలకు ఆర్‌సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని అన్నారు.

ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్‌కు ఫోన్ చేస్తే వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం పట్టడంతో పాటు ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలైన గంజాయి, గుడుంబా రవాణా విక్రయాలు చేసిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల సంఖ్య ఎక్కువైందని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో రుద్రూర్ సీఐ జయేష్‌రెడ్డి, బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్‌రాజ్, ఎస్ఐలు కృష్ణకుమార్, నీరేష్, సందీప్, విక్రమ్, పీటర్ ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, స్పెషల్ పార్టీ సిబ్బంది, హోమ్‌గార్డ్స్ పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని అంగడిబజార్ ప్రాంతంలో సహకార సంఘం ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సొసైటీ అధ్యక్షులు భూమయ్య భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంకు ద్వారా 32 లక్షల రూపాయలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలన్న ఉద్దేశంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజమౌళి, పట్టణ సర్పంచ్ వేణు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, సిద్ధి రామేశ్వర ఆలయ కమిటి చైర్మన్ మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మల్లేశం, ఉపసర్పంచ్ నరేష్, సొసైటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ, సొసైటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

బంగారం షాప్‌లో చోరీ

- కేసు నమోదు

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణంలోని బంగారం షాప్‌లో 5 గ్రాముల బంగారు ఉంగరం పట్టణానికి చెందిన భార్యాభర్తలు దొంగలించిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 12వ తేదీన భిక్కనూర్ పట్టణానికి చెందిన భార్య భర్తలు పట్టణంలో ఉన్న రమేష్ గోల్డ్ షాప్‌లోకి వెళ్లి బంగారం కొనడానికి వచ్చి వివరాలు అడిగి ఏమీ కొనకుండా భార్య చేతికి ఉంగరం పెట్టుకొని వెళ్లిపోయారు. మంగళవారం బంగారు వస్తువులను పరిశీలన చేస్తుండగా ఉంగరం కనిపించకపోవడంతో షాప్‌లో పనిచేస్తున్న వర్కర్లను షాప్ యజమాని అడిగాడు. అనుమానం వచ్చి వర్కర్లు సీసీ కెమెరాలు పరిశీలించగా పట్టణానికి చెందిన భార్యాభర్తలు దొంగలించినట్లు సీసీ కెమెరాలు కనిపించడంతో వారి ఇంటికి వెళ్లి బంగారు ఉంగరం ఇవ్వాలని అడగగా భార్యాభర్తలు తాము తీయలేదని మా పైనే దొంగతనం నేరం మోపుతావా అని కాలనీలో నుండి కొందరు వ్యక్తులను బంగారం షాప్ పైకి తీసుకువచ్చి దౌర్జన్యం చేశారు. రాత్రి పోలీసులు, భార్యాభర్తల సమక్షంలో సీసీ కెమెరాలు పరిశీలించగా ఉంగరం దొంగలించినట్లు స్పష్టంగా కనిపించింది. దీంతో గోల్డ్‌షాప్ యజమాని రమేష్ ఫిర్యాదు మేరకు ఉంగరం దొంగలించిన భార్యాభర్తలపై, షాప్‌పై దౌర్జన్యం చేసిన కొందరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ సాయి కుమార్ తెలిపారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మర్కల్ గ్రామనికి చెందిన దుమాల యాదయ్య(40) తిర్మన్ పల్లి అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై యన్.రాజు తెలిపారు. తాగుడికి బానిసై ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె


సమ్మెలో పాల్గొన్న మధ్యాహ్న భోజనం కార్మికులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పట్టణ కేంద్రంలోని తల్లి తెలంగాణ ప్రాంతంలో బుధవారం మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన వేతనాలను ఏప్రిల్ నుండి అమలు చేయాలని జిల్లాలో ఉన్న బకాయిలు బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఉద్యోగ భద్రత కల్పించి నిత్యవసరత సరుకుల ధరలకు అనుగుణంగా ఒక్క విద్యార్థి 25 రూపాయల స్లాబ్ రేట్ ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా నిత్యవసర వస్తువులు గ్యాస్, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాని, వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని, కార్మికులకు పిఎఫ్, ఈ ఎస్ఐ సామాజిక ప్రమాద బీమా పథకం కల్పించి 9,10 పదవ తరగతి విద్యార్థులకు లెక్కలోకి తీసుకొని కార్మికులకు కార్మికులకు వేతనాలు ఇవ్వాలి మధ్యాహ్నం భోజన కార్మికులఅక్రమ తొలగింపులు నివారించాలి అని అన్నారు. కార్మికులకు ప్రతినెల 5వ తారీఖున బిల్లులు వేతనాలు చెల్లించాలి కేరళ ప్రభుత్వం రోజుకు 600లు చెల్లించినట్టుగా తెలంగాణ ప్రభుత్వం కూడా చెల్లించాలన్నారు. ఎల్లారెడ్డి నాగారెడ్డిపేట్ వివిధ గ్రామాల కార్మికులు సోఫియా, సంగీత, విమల, సాయిలు, అంజవ్వ, రియాజ్, బాలమణి, సునీత, సుజాత, వెంకటి పాల్గొన్నారు.

రైతు దినోత్సవ వేడుకలు



వేడుకల్లో రైతులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని భారతీయ కిసాన్ సంఘ్ అధ్వర్యంలో పర్మళ్ల గ్రామంలో బుధవారం బలరామ జయంతి సందర్భంగా రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం రైతులు గ్రామస్తుల ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారుల ఫోరం జిల్లా నాయకులు రాజాగౌడ్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు పరిశీలించడం రైతుల పక్షాన నిలవడం రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూస్తున్నామన్నారు. రైతులే రాష్ట్రానికి దేశానికి రారాజులన్నారు. కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ మెంబర్ రాజగౌడ్, గ్రామ అధ్యక్షుడు ప్రబురాజు, మండల కార్యదర్శి శ్రీనివాస్ రైతులు పోచయ్య, సాయిలు,రాజు,శ్రీను, కృష్ణ, పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

- హసకొత్తూర్‌లో గ్రామస్తుల నిరసన దీక్ష
- దీక్షకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

మండలంలోని హస కొత్తూర్ గ్రామంలో గత సంవత్సరం గిరిజన యువకుడు మాలావత్ సిద్ధార్థ్ హత్యను నిరసిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు పోరాటం చేశారు. పోరాడిన 30 మంది గ్రామ యువకులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీసులు పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ బుధవారం హస కొత్తూరు గ్రామ ప్రజలు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డితో కలిసి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హయాంలో బాల్కొండ నియోజకవర్గంలో విష సంస్కృతి పేట్రేగిపోతుందన్నారు. అన్యాయంగా గిరిజన యువకుడు మాలావత్ సిద్ధార్థ్ ను హత్య చేయడమే కాకుండా దానిపై ప్రశ్నించిన గ్రామ యువకులపై కేసులు పెట్టడం హేయమైన చర్యగా భావిస్తున్నామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ నాయకులు ముత్యాల సునీల్ రెడ్డి మాట్లాడుతూ... గిరిజన యువకుడు మాలావత్ సిద్ధార్థ్ హత్యకు కారణమైన నిందితులు మంత్రి ప్రశాంత్ రెడ్డి అండతో భోగాలు అనుభవిస్తుంటే మంత్రి ప్రశాంత్ రెడ్డి అరాచకాలను ప్రశ్నించిన యువకులు అక్రమ కేసుల పాలై పోలీస్ స్టేషన్ల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరద బట్టు వేణు రాజ్, బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర, మైనారిటీ సెల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులను వెంటనే ఎత్తేయాలి (ఫోటో రావాలి)

మండలంలోని హస కొత్తుర్ లో 30మంది గ్రామస్తులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం హసకొత్తుర్ గ్రామంలో సంచలనం రేపిన బిజెపి కార్యకర్త మాలావత్ సిద్దార్థ్ అనే యువకుని హత్యను మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆయన అనుచరులు కప్పిపుచ్చే ప్రయత్నం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తోకల నర్సయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, మండల అధ్యక్షులు కట్ట సంజీవ్, మోర్తాడ్ మండల అధ్యక్షులు పుప్పాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలతో తెలంగాణ ఏర్పాటు

- కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్

నవతెలంగాణ-లింగంపేట్


మాట్లాడుతున్న రఫియోద్దీన్

అమరవీరుల త్యాగాలతో తెలంగాణ ఏర్పాటయ్యిందని కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన విజయభేరీ సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో రాష్ట్రంలోని ప్రతి ఇంటా ఆనందాలు నిడుతాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ప్రకటించిన పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు ఇంటి నిర్మాణంకు గృహ లక్ష్మి పథకం వర్తింపజేసి ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణంకు ఐదు లక్షల రూపాయలు అందిస్తామని వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఐదు వందలకే వంటగ్యాస్, ప్రతి నెలా 2500 అందిస్తామన్నారు. రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సబ్బండ వర్గాల సంక్షేమం ధ్యేయంగా పాలన సాగిస్తుందని తెలిపారు. నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజు, దేవి సింగ్, శివయ్యతో తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'సంగం శరణం గచ్ఛామి' నాటిక

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని అప్నా ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి అభ్యుదయ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ హైదరాబాద్ కళాకారులు ప్రదర్శించిన ఈ నాటకరూపం ప్రేక్షకుల మన్ననలు పొందింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఆశయం, ఆయన లక్ష్యంపై కళారూపం ప్రదర్శించారు. భారత రాజ్యాంగం ఏర్పడక ముందు మనువాదుల మూఢవిశ్వాసాలతో జనం పడిన ఇబ్బందులు, అనాగరిక అంశాలపై అలాగే భారత రాజ్యాంగం అమలులో వచ్చిన తర్వాత జరిగిన పరిణామాలపై నాటకంలో కళాకారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ నాటికను తిలకించేందుకు బోధన్ నియోజకవర్గ సమీప ప్రాంతాల ప్రజలు తరలివచ్చారు.


నాటికలో అంబేద్కర్, రమాబాయి పాత్రధారులు

ప్రధానోపాధ్యాయునికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-లింగంపేట్



మండలంలోని లింగంపల్లి కుర్దు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళు తున్న ప్రధానోపాధ్యాయులకు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉపాధ్యాయుల బృందం పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు బుధవారం శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. లింగంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి కృష్టాజివాడి ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్తున్నారు. కాగా రామస్వామి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సర్పంచ్ బండి రాజయ్య మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులుగా ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఉత్తీర్ణుల శాతం విద్యా ప్రమాణాలు పెంచడంలో ప్రధాన పాత్ర పోషించాడని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, సర్పంచ్ బండి రాజయ్య, ఎంపీటీసీ భాగ్యమ్మ, సాయిలు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలపై సర్పంచ్‌కు వినతి

నవతెలంగాణ-పిట్లం



మండలంలోని మద్దేల్ చెరువు గ్రామంలో డ్రైనేజ్, గ్రామసభల సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ రమేష్‌గౌడ్‌కు బుధవారం వినతిపత్రం అందజేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పొలిమేరలో గల చెరువు కాలువలపై నలుగురు వ్యక్తులు ఇండ్ల నిర్మాణం చేపట్టడంతో పంట పొలాలకు నీరు రాక, మిగిలిన ఉన్న కాల్వలోకి గ్రామ కాలనీలా మురుగునీరు చేరి డ్రైనేజీ సమస్య తీవ్ర రూపం దాల్చడం, అటు పంట పొలాలకు చెరువు నీరు స్తంభించడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సర్పంచ్ పండిత్ రావు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా గ్రామ సభలో ఊసే లేదని అన్నారు. ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, సర్పంచు బాధ్యతలు చేపట్టడంతో డ్రైనేజ్, గ్రామసభల నిర్వహణ సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో మెరుగు హన్మాండ్లు, గైని సాయికుమార్, నడిపి గంగారాం, ఉపాసి రాజేందర్, బుర్రి విట్టల్, గైని సురేష్, రమేష్, పరమేష్, శివరాం దత్తు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఆవరణలో బోరు మోటర్ బిగింపు

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణంలో ఇటీవల వేసిన బోరుకు మోటార్ బిగించారు. అనంతరం సొసైటీ చైర్మన్ భూమయ్య మాట్లాడుతూ సహకార సంఘంలో నీటి సమస్య ఉండటంతో ఎమ్మెల్యే గోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి బోరును వేయించారని, మోటార్ బిగించి నీటి సమస్య తీర్చినందుకు సొసైటీ పాలకవర్గం తరపున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహా రెడ్డి, ఎండోమెంట్ చైర్మన్ మహేందర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజమౌళి, ఉప సర్పంచ్ నరేష్, నాయకులు బండి రాములు, సంఘ ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, డైరెక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగుల ఆందోళన


ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

నవతెలంగాణ-భిక్కనూర్

పంచాయతీరాజ్ శాఖలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు బుధవారం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులోని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలు ప్రాజెక్టు మేనేజర్లుగా, గ్రామపంచాయతీలలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న ప్రభుత్వం తమ సేవలను గుర్తించడం లేదని, చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న తమ సేవలను గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

కళ్లకు గంతలతో సమగ్ర ఉద్యోగుల నిరసన


ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-బోధన్

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న రిలే దీక్షలు బుధవారం 20వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కళ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేశారు. అలాగే గాయకులు బాబు, డప్పు కళాకారులు లక్ష్మణ్ పాటలు పాడుతూ నిరసనకారులను ఉత్సాహ పరిచారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు రిలే దీక్షలను విరమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ నిరసనలో జేఏసీ ప్రతినిధులు రాజు, విజయ్, బాబు, రేఖ, భూపేందర్, సాయిలు, ప్రమీల, స్వప్న, జ్యోతి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు మండల కన్వీనర్‌గా బిక్కజి బల్వంత్‌రావు నియామకం

నవతెలంగాణ-రాజంపేట్

రైతుబంధు నూతన మండల కన్వీనర్‌గా ఆరేపల్లి గ్రామానికి చెందిన బిక్కజి బల్వంత్‌రావు బుధవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గంపగోవర్ధన్ తనపై ఎన్నో నమ్మకం ఉంచి రైతుబంధు కన్వీనర్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఆయన నమ్మకాన్ని కాపాడుకుంటానని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.